క్లుప్తంగా

హనుమంత సేవలో వరదరాజస్వామి



బుచ్చిరెడ్డిపాళెం : మండలంలోని జొన్నవాడలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజ స్వామి ఆలయంలో స్వామివారు మంగళవారం హనుమంత సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు తిరుచ్చి ఉత్స వాన్ని నిర్వహించారు. రాత్రి హనుమంత వాహనంపై స్వామి, అమ్మవార్లను కొలువుదీర్చి పూలాలంకరణ చేశారు. అనంతరం గ్రామోత్సవం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రేమసాగర్, ఉభయకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ల వితరణ



బుచ్చిరెడ్డిపాళెం : మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జున స్వామి సమేత కామాక్షి తాయి అమ్మవారి ఆలయానికి దాతలు మంగళవారం రెండు పెడస్టల్ ఫ్యాన్లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన శ్రీచైతన్య అనే వ్యక్తి భక్తుల కోసం రూ.15 వేల విలువ చేసే రెండు పెడస్టల్ ఫ్యాన్లను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



మంత్రి కాకాణికి పుష్పగుచ్ఛం ఇస్తున్న స్వరాజ్

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కు స్వరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పొదలకూరు మండలం శాంతినగర్‌కు చెందిన స్వరాజ్ మంత్రి చొరవతో జిల్లా స్థాయి పదవి దక్కడం పట్ల నెల్లూరులో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలను కలిసి క్రిస్టియన్ మైనారిటీల సమస్యల గురించి చర్చించారు. ఆయన వెంట వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు ఉన్నారు.

గ్రంథాలయ సహాయకుడికి డాక్టరేట్



కిరణ్‌కుమార్

కోవూరు(విడవలూరు) : మండలంలోని డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఈదూరు కిరణ్‌కుమార్ తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుజాత మంగళవారం తెలిపారు. గ్రంథాలయాలకు సంబంధించి చేసిన పరిశోధనకు గానూ డాక్టరేట్ వచ్చినట్లు ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌ను అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఆంజనేయస్వామికి పూజలు

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి మంగళవారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ గావించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రూ.155 కోట్లతో అభివృద్ధి పనులు

- చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నావూరులో మహిళకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి కాకాణి

పొదలకూరు : మండలంలో రూ.155 కోట్లతో సిమెంటురోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నావూరు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంత్రి కాకాణి మంగళవారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ముందుగా రూ.90 కోట్లతో సిమెంటురోడ్లు, సైడ్ డ్రెయిన్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏమైనా సాంకేతిక కారణాలతో పథకాలు అందని వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి సుమారు రూ.6 లక్షల వరకు పథకాలు అందజేసినట్లు వివరించారు. రబీలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కంటే అదనంగా అందుతున్నట్లు తెలిపారు. దీనిని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని, కనీసం అకాల వర్షమైనా కురిస్తే ప్రభుత్వంపై నిందారోపణలు చేసేందుకు సిద్ధపడుతున్నా వర్షం కూడా కురవలేదన్నారు. జిల్లాలో 23,023 మంది రైతులకు సంబంధించిన 43,270 ఎకరాల చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం లభించి పాసుపుస్తకాలు అందజేశామన్నారు.

రూ.80 కోట్లతో రోడ్ల నిర్మాణం

సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.80 కోట్లతో రోడ్లను నిర్మించేందుకు ఈనెల 11 నుంచి 25వ తేదీలోగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి కాకాణి తెలిపారు. ఈ టెండర్లలో నావూరు రోడ్డు కూడా ఉందని, మే నెలలోనే పనులను ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. భాష గురించి మాట్లాడే సోమిరెడ్డి ఉద్యోగులపై ఉపయోగించిన భాష ఎలాంటిదో చెప్పాలన్నారు. ఆయన మంత్రిగా వెలగబెట్టిన సమయంలో రమణదీక్షితులను ఎలా మాట్లాడాడో అందరికీ తెలుసునన్నారు. మంత్రి వెంట ఎంపీడీఓ నగేష్‌కుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కసనానాయక్, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం చిన బ్రహ్మయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ నోటి మాలకొండారెడ్డి, సర్పంచ్ బి.జయమ్మ, నేతలు బి.నరసింహులు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.నారాయణరెడ్డి, వి.సుబ్బారెడ్డి, కె.ఆనంద్‌రెడ్డి, సీహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మన పథకాలు దేశానికే ఆదర్శం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు(విడవలూరు) : మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విడవలూరు మండలం, రామతీర్థం గిరిజన కాలనీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఆయన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో ప్రజల నుంచి ఎంతో ఆప్యాయత దక్కుతోందని వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలకు దిగుతున్నట్లు తెలిపారు. వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.

ఎన్ఎస్సార్ ట్రస్టు ద్వారా రూ.1.25 లక్షల వితరణ

రామతీర్థంలో వివిధ అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నలుగురికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు రూ.1.25 లక్షల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే ప్రసన్న అందజేశారు. వారిలో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఆలపాక కృష్ణకు రూ.20 వేలు, కొండూరు సుప్రియకు రూ.25 వేలు అందించగా, ఇంటి నిర్మాణానికి సంబంధించి కొండూరు పోతయ్యకు రూ.50 వేలు, కాటంగారి నాగమ్మ రూ.20 వేలను అందజేశారు. అనంతరం ఓ ప్రమాదంలో గాయపడిన వలంటీర్ మేకల జయలక్ష్మిని ఎమ్మెల్యే పరామర్శించారు. రూ.10 వేల నగదు సాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, పార్టీ నేత ఆవుల వాసు, జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల లక్ష్మయ్య, ఎంపీపీ భవాని, సర్పంచ్ సుజన, పార్టీ నేతలు రమణమ్మ, చంద్రయ్య, సంపూర్ణమ్మ, కరుణాకర్, నరేష్, చెంచురత్నం, భాస్కర్, వెంకటరమణయ్య, రమణయ్య పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ

ముత్తుకూరు : గతంలో ముత్తుకూరు పంచాయతీలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఏపీ లోకాయుక్త జేడీ(సీఐడీ) గంగరాజు మంగళవారం విచారణ చేపట్టారు. షఫీఉల్లా తదితరులు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించారు. నిధుల దుర్వినియోగం, బినామీదారులు పనులు చేయడం, రికార్డుల తారుమారు తదితర ఆరోపణలపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం పలు ప్రాంతాల్లో జరిగిన పనులు, వాటి నాణ్యతను పరిశీలించారు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఈఓ పీఆర్‌డీ, సచివాలయ సిబ్బంది, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.



ముత్తుకూరులో జరిగిన పనులను పరిశీలిస్తున్న అధికారులు

గుండాలమ్మపాళెంలో 'ఫ్యామిలీ డాక్టర్'

కొడవలూరు : మండలంలోని గుండాలమ్మపాళెంలో కొడవలూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఓపీ నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం గర్భిణులు, అనారోగ్యంతో ఇంటి వద్ద ఉంటున్న వారి గృహాలకు వెళ్లి పరీక్షలు చేసి వైద్య సలహాలిచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బాలచంద్రబాబు మాట్లాడుతూ ఆస్పత్రికి రాలేని వారికి ఇంటి వద్దే వైద్య సేవలందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎస్ ఎస్.సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్కే.రషీద, హెచ్ఏలు ఎస్కే. షఫీ ఉద్దీన్, బి.విజయలక్ష్మి, ఆశా కార్యకర్త పి.శైలజ పాల్గొన్నారు.



వైద్య సేవలందించిన బృందం

సీతారాములకు పట్టాభిషేకం

మనుబోలు : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో సీతారాముల పట్టాభిషేకాన్ని సోమవారం అర్ధరాత్రి వైభవంగా నిర్వహించారు. ముందుగా అర్చకుడు కృష్ణమాచార్యులు సీతారాములకు అభిషేకాలు జరిపించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనంతరం శాస్త్రోక్తంగా పట్టాభిషేకం జరిపించారు. అనంతరం సీతారాముల విగ్రహాలను ట్రాక్టర్‌పై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అడుగడుగునా సీతారాములకు కొబ్బరికాయలు, పండ్లు పూలతో మంగళ హారతులు పట్టారు. చేడిమాల బుజ్జిరెడ్డి–సుమతి, చేడిమాల రమణకుమార్‌రెడ్డి–శ్రీలత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.



వేడుకగా జరుగుతున్న సీతారాముల గ్రామోత్సవం

చిరుధాన్యాలతో ఆరోగ్యం

తోటపల్లిగూడూరు : చిరుధాన్యాల్లో ఆరోగ్యకర పోషకాలు ఉంటాయని ఐసీడీఎస్ సీడీపీఓ హేనా సుజన్ పేర్కొన్నారు. మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ హేనాసుజన్ మాట్లాడుతూ కేవలం వరి బియ్యాన్నే కాకుండా గ్రామీణులు చిరుధాన్యాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు సక్కుబాయి, పోలమ్మ, కృష్ణప్రియ పాల్గొన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

తోటపల్లిగూడూరుకు మంత్రి కాకాణి రాక నేడు

తోటపల్లిగూడూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం తోటపల్లిగూడూరుకు వస్తారని ఎంపీడీఓ హేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారన్నారు.

నేడు పడుగుపాడులో 'గడప గడపకు..'

కోవూరు : మండల పరిధిలోని పడుగుపాడులో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బుధవారం 'గడప గడప మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తారని డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి మంగళవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

10లోపు ఈకేవైసీ చేయించుకోవాలి

కొడవలూరు : పంట నమోదు చేసుకున్న రైతులు ఈనెల 10వ తేదీలోపు ఈ–కేవైసీ తప్పక చేయించుకోవాలని ఏఓ లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో 3,600 మంది రైతులు పంట నమోదు చేసుకోగా, 327 మంది రైతులు ఈ–కేవైసీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈనెల 10వ తేదీతో గడువు ముగుస్తుందని, రైతులు ఆర్బీకేలకు వెళ్లి వెంటనే చేయించుకోవాలని సూచించారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

కోవూరు : ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచి పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలకు ఎంపికైన ఐదుగురు విద్యార్థులకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని రాణించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పింఛన్ల పంపిణీ



దివ్యాంగ పింఛన్ అందజేస్తున్న వలంటీర్

పొదలకూరు : మండలంలో సోమవారం రాత్రి నుంచి పింఛన్ల పంపిణీ ముమ్మరంగా జరుగుతోంది. పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన దివ్యాంగురాలు కొండమ్మకు వలంటీర్ సుధాకర్ మంగళవారం పింఛన్ నగదు అందజేశారు. రెండు రోజుల పాటు బ్యాంకులకు వరుస సెలవులు రావడంతో మూడోరోజు నుంచి పింఛన్ల పంపిణీ మొదలైంది.



లక్ష్మికి నగదు అందజేస్తున్న కౌన్సిలర్, వలంటీర్

ఆస్పత్రికి వెళ్లి..

బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిరెడ్డిపాళెంలోని రామచంద్రాపురానికి చెందిన కత్తి లక్ష్మి అనారోగ్యంతో నెల్లూరులోని రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో వలంటీర్ కిరణ్, 20వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి నెల్లూరుకు వచ్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మికి వితంతు పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపింది.

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

- రూ.20 లక్షలతో డ్రెయినేజీ పనులు ప్రారంభం

కోవూరు : మండలంలోని పడుగుపాడు పంచాయతీ, నేతాజీనగర్‌లో ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం లభించింది. రూ.20 లక్షల నిధులతో డ్రెయినేజీ పనులను డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఉన్న సమస్యను స్థానికులు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని, ఆయన ఆదేశాల మేరకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, జల్‌జీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహమ్మద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు పర్వీన్, బాబురావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న డీఎల్‌డీఏ డైరెక్టర్

వెంకన్నపాళెంలో రీసర్వే పూర్తి

మనుబోలు : మండలంలోని వెంకన్నపాళెంలో రీసర్వే పూర్తయిందని డీటీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో సర్పంచ్ తలారి పెంచలమ్మ అధ్యక్షతన గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను రీసర్వేతో శాశ్వతంగా పరిష్కరించవచ్చన్నారు. ఆధునిక పరికరాలతో ఖచ్చితమైన కొలతలు వస్తాయని తెలిపారు. రీసర్వేపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. గ్రామస్తులు వ్యక్తం చేసిన పలు అనుమానాలను నివృత్తి చేశారు. ఈ గ్రామసభలో మండల, గ్రామ సర్వేయర్లు గోపీకృష్ణ, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉప తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి

ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించాలి

- గృహసారథులకు దిశా నిర్దేశం

పొదలకూరు : పార్టీకతీతంగా గృహసారథులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు పథకాలు అందని వారిని గుర్తించాలని మండల సచివాలయాల కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు బిట్–1 సచివాలయంలో నాలుగు సచివాలయాలకు సంబంధించిన గృహసారథులకు 'జగనన్నే మన భవిష్యత్తు' కార్యక్రమానికి సంబంధించి సామగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లను సమన్వయ పరుచుకుని గృహసారథులు ఈనెల 7వ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లాల్సిందిగా సూచించారు. అనంతరం మండలంలోని మొగళ్లూరు సచివాలయ పరిధిలో గృహసారథులను కలిసి సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, పార్టీ నేతలు ఎస్కే అంజాద్, కండే వాసు, జి.వేణుగోపాల్‌రెడ్డి, బొల్లినేని భారతమ్మ, యనమల శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ లక్ష్మి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- మండలంలోని మరుపూరులో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమ సామగ్రిని గృహసారథులకు అందజేశారు. వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వక్లూరు గోపాల్‌రెడ్డిల చేతులమీదుగా వీటిని అందించారు. కార్యక్రమంలో నలగర్ల పెంచలయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేద్దాం

వెంకటాచలం : జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి మందల వెంకటశేషయ్య కోరారు. వెంకటాచలం, చవటపాళెం గ్రామ సచివాలయ పరిధిలోని కన్వీనర్లు, గృహసారథులకు జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నేతలకు జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం గురించి వివరించారు. ప్రతిఇంటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలకు జరిగిన మోసాలను వివరించడంతో పాటుగా, ప్రస్తుత జగనన్న పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు నరేష్‌నాయుడు, తాటిపర్తి సురేష్, రాజానాయుడు, వెంకటకిష్టయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కోవూరు : జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సచివాలయాల కన్వీనర్ కవరగిరి ప్రసాద్ కోరారు. మండలంలోని గంగవరం గ్రామంలో సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులతో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగబోయే జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమాన్ని సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. సర్పంచ్ లక్ష్మీకుమారి, ఎంపీటీసీ సభ్యులు సింగారెడ్డి సుమిత్రమ్మ, వైఎస్సార్‌సీపీ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మతాటి జ్యోతి, కన్వీనర్లు మస్తాన్, చెన్నారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



పొదలకూరు : సామగ్రిని అందజేస్తున్న నేతలు



వెంకటాచలంలో మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న వెంకటశేషయ్య



కోవూరు : మాట్లాడుతున్న నాయకులు

నేత్రపర్వం.. కోదండరాముని కల్యాణం



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



కల్యాణ వేదికపై కొలువైన స్వామి, అమ్మవార్లు

బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిరెడ్డిపాళెంలో కొలువైన కోదండరామస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతా సమేత శ్రీరాముని కల్యాణం మంగళవారం నేత్రపర్వంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వధూవరులైన స్వామి, అమ్మవార్లను కొలువుంచారు. అర్చకులు శాస్త్రోక్తంగా కన్యాదాన కార్యక్రమాన్ని జరిపించారు. అనంతరం వేదమంత్రాల నడుమ స్వామివారి కల్యాణాన్ని శుభముహూర్తంలో నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శ్రీరామనామ స్మరణ చేస్తూ కల్యాణ ఘట్టాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాత్రికి స్వామివారిని గజవాహనంపై ఉంచి గ్రామోత్సవం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దొడ్ల మురళీకృష్ణారెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

ప్రసాద వితరణ

స్థానిక వైఎస్సార్‌సీపీ నేత మోర్ల భరత్‌కుమార్ భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో భీమతాటి రమణయ్య, రామకృష్ణ, సాగర్, నరేష్, మణికంఠ పాల్గొన్నారు.